# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 212 పేజీలు - 08 బుధవారం 25 జూన్ 2025


## క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట

**- తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్24:** క్యాట్‌లో ఐఏఎస్ అధికారి కాట్ర ఆమ్రపాలికి ఊరట దక్కింది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణ కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటా యిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.



## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం



- రైతును రాజు చేయడమే మా లక్ష్యం - వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం - 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ - కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం - సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే - బనకచర్లకు తలూపిందే కెసిఆర్... దీనిపై అసెంబ్లీలో చర్చ కు రావాలి - రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:** రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం

మిగతావి 2లో

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంజ్ఞాలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:** దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

మిగతావి 2లో




## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

**- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ**

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

- 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
- సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్
- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:** కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు

మిగతావి 2లో

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:** స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు రూ.15,000 చొప్పున ఇస్తామని చెప్పి రూ.12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని, గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం

మిగతావి 2లో


## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహాంకాళి బోనాలు



- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్టంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:** చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం

మిగతావి 2లో



## వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..



## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:** భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమిం చేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటుచేసు కోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరిం చారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల

మిగతావి 2లో



## వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24: ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వచ్చే నెల 4న హైదరాబాద్‌కు రానున్నారు. మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే సభలో ఖర్గే పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ నూతన కార్యవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. నూతన కార్యవర్గంతో కూడా ఖర్గే సమావేశమవుతారని ఆయన తెలిపారు.

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..




తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్24: పాస్‌పోర్ట్ దరఖాస్తుదారుల ధృవీకరణలో ఆధునిక సాంకేతికత వినియోగానికి గుర్తింపుగా, తెలంగాణ పోలీసులకి జాతీయ స్థాయి ప్రశంస లభించింది. ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి, న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో రాష్ట్ర పక్షాన ఈ అవార్డును స్వీకరించారు. అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా ప్రదానం చేశారు. తెలంగాణ పోలీసుల రూపొందించిన "వెరిఫాస్ట్" యాప్ దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ వేదికగా గుర్తింపు పొందింది. కేంద్ర విదేశాంగ శాఖ విడుదల చేసిన తాజా జాతీయ గణాం కాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా పాస్‌పోర్ట్ ధృవీకరణ పూర్తి చేసే రాష్ట్రంగా నిలిచింది. చాలా కేసులను కేవలం మూడు నుంచి పది దినాల్లోనే పూర్తి చేస్తోంది.డీజీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, "పాస్‌పోర్ట్ ధృవీకరణలో తెలంగాణ ఒక 'గోల్డ్ స్టాండర్డ్' స్థాయిని ఏర్పరిచింది. పౌరసేవల అనుభవాన్ని మరింత మెరుగుపరిచే దిశగా మేము నిరంతరం నూతన ఆవిష్కరణలపై పని చేస్తున్నాము," అని తెలిపారు.

## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది" అని రేవంత్ రెడ్డి అన్నారు.నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ నాయకులు ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. అవసరమైతే తాను కూడా గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య పూర్తి సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

## కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్24:క్వారీ యజమానిని బెదిరించిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. పోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ




తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 24: గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గిడ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)




లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరపున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసిపోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తు న్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను మోసం చేయడమే అని పేర్కొన్నారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత అని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు.. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావు అని సిఎం రేవంత్ రెడ్డిని అడిగారు.రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా%ౌ%కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా..రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా..రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా..అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా..1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా%ౌ%ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా..పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా%ౌ%దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా..లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా%ౌ%ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా..ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపనందుకా..జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా.. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అటకెక్కించినందుకా%ౌ%మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా.. అంటూ సిఎం రేవంత్‌రెడ్డికి ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందోళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకాలు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలుతున్నారని వాపోయారు. బిఆర్ఎస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, కాంగ్రెస్‌ది రైతు సంక్షోభ ప్రభుత్వం అని పేర్కొన్నారు

# తానంచర్ల ప్రైమరీ స్కూల్‌లో నోట్ బుక్స్ పంపిణీ

● పిల్లలకు అందజేసిన మరిపెడ ఎంఈఓ జి అనితాదేవి




**తొలి అక్షరం/మరిపెడ జూన్ 24:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, తానంచర్ల, గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, (ప్రజాశక్తి రిపోర్టర్) ఆధ్వర్యంలో, తానంచర్ల గ్రామంలోని, మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న, విద్యార్థిని ,విద్యార్థులకు,మరిపెడ ఎంఈఓ జి. అనితా దేవి, ముఖ్యఅతిథిగా విచ్చేసి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మరిపెడ ఎంఈఓ జి. అనితాదేవి మాట్లాడుతూ,నోట్ బుక్స్ పంపిణీ అనేది విద్యను ప్రోత్సహించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం ద్వారా వారి విద్యావసరాలను తీర్చడానికి సహాయపడుతుందని, వారికి ఆర్థిక భారాన్ని తగ్గించడం, విద్యార్థిని విద్యార్థులకు చదువును ప్రోత్సహించడం తద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచడం జరుగుతుందని ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు చేయూతనివ్వడం అవుతుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారు మరింత శ్రద్ధగా చదువుకోవడానికి, గొప్ప లక్ష్యాలను సాధించడానికి ప్రేరణనిస్తాయని అన్నారు. ఈ నోట్ బుక్స్ సద్వినియోగం చేసుకొని, విద్యార్థిని, విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్, అంబేద్కర్ పూలే మహాజన సంఘం, కమిటీ సభ్యులు చింత దిలీప్, వెంకన్న, తానంచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం,బి, నిర్మల, ఉపాధ్యాయులు, వి, మాలు,ఎం, వెంకట కోటి,ఎం, అరుణమ్మ,పీ, శ్రీదేవి,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# దస్తావేజులేఖరి ఎన్నికైన ముదిరాజ్ ముద్దుబిడ్డల అభినందన సభ

● షాద్ నగర్ ముదిరాజ్ సంఘం తరపున ముదిరాజ్ శ్రీహరి,రవికుమార్‌కి ఘనంగా సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 24:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అనగా 24 తేదీ మంగళవారం ఇటీవలి దస్తావేజులేఖరి ఎన్నికైన ముదిరాజ్ ముద్దుబిడ్డల అభినందన సభ షాద్ నగర్ లోని దేవి గ్రాండ్ మీటింగ్ హాల్లో ఏర్పాటు. ఇటీవలి దస్తావేజులేఖరి ఎన్నికలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల్లో పోటీపడి ముదిరాజ్ ముద్దుబిడ్డలు ఎన్నికయ్యారు.ఎన్నికైన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గడ్డమీద శ్రీహరి ముదిరాజ్, సేరిసాని రవికుమార్ ముదిరాజ్, ఘన విజయం సాధించి పదవులు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా షాద్ నగర్ ముదిరాజ్ సంఘం తరపున శాలువా పూలమాలతో స్వీట్స్ తో ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ ఆర్థిక,సామాజిక రాజకీయంగా అన్ని రంగాలలో సమాజానికి యువత ఆదర్శంగా ముందుకు వెళ్లాలని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగా వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య,అందే పైలయ్య, తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్, మరియు కోశాధికారి కొండే యాదయ్య, జాయింట్ సెక్రెటరీ గడ్డమీద రమేష్, గౌరవ సభ్యులు పిట్టల అంజయ్య,టౌన్ మున్సిపల్ కార్యనిర్వాహకులు గుడాల గిరిబాబు, చల్ల భరత్ మరియు సభ్యులు మెరుసు రాజు,శివకుమార్, విజయ్ కుమార్,కే విజయ్ కుమార్, సోషల్ మీడియా ఎంఎంకె మల్లేష్ ,రాకల శ్రీనివాస్, అనిల్ కుమార్,కార్తీక్ వర్మ, కావలి మల్లేష్,దస్తావేజులేఖరి ఎన్నికైన వారిని సంఘం తరపున అందరు సన్మానించారు.వీరిని షాద్ నగర్ ముదిరాజ్ సంఘం తరపున అందరు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కుమ్మరుల భోనాల జాతర

● కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల

● తొలి కుమ్మర భోనాల జాతర చూద్దాం రారండి



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 24:** సికింద్రాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ లో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి గుడి తొలి బోనాల జాతరను ఈ సంవత్సరము కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్నట్లు కుమ్మర సంఘం షాద్ నగర్ శాఖ తెలిపింది. ఇందులో భాగంగా ఈ నెల 26 వ తేదీ గురువారం వేలాది మంది కుమ్మరుల ఆధ్వర్యంలో 501 బోనాలతో జాతరను నిర్వహించవలెనని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. షాద్ నగర్ నియోజకవర్గం నుండి ప్రతి ఒక్క కుమ్మర కులస్తులు మన డివిజన్ అద్యక్షులు నడికూడ శ్రీశైలం మరియు ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు 26 ఉదయం 9 గంటలకు షాద్ నగర్ నుండి బయల్దేరి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిపించాలని విజ్ఞప్తి చేస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు నడికూడ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్, పెంజర్ల రమేష్, వైన్స్ అంజయ్య, సాయిలు, యాదయ్య, శేఖర్, దూసకల్ రమేష్, రాపోల్ వెంకటేష్, జంగయ్య, వెల్డింగ్ రాజు, వెంకటేష్, మేకగూడ వెంకటేష్ , టైలర్ శ్రీను, కృష్ణ, ఆటో శ్రీను, శేఖర్‌లు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు భరోసాతో అంబరాన్ని అంటిన సంబరాలు

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**పెద్దవంగర జూన్24 (తొలి అక్షరం):** మండలంలోని పెద్దవంగర చిట్యాల అవుతపురం గ్రామ రైతువేదిక క్లస్టర్ లో జరిగిన రైతు బందు సంబరాలు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వీని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హానుమాండ్ల ఝాన్సిరెడ్డి అదేశాల మేరకు అవుతాపురం గ్రామ క్లస్టర్ రైతు వేదిక ప్రాంగణం లో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యాశస్విని రెడ్డి గార్లకు క్షీరాభిషేకం చేసిన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు వారికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భగా తోటకూరి శ్రీనివాస్ మాట్లడుతూ:గతంలో ఏదైతే ఆరు గ్యారెంటీల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఆ హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ2వందల యూనిట్స్ ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్ఆత్మీయ భరోసా, ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రతిష్టాత్మమైన పథకం ఇందిరమ్మ ఇల్లు తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం ఉచిత పంపిణీ, కొత్త రేషన్ కార్డులు 10లక్షల ఆరోగ్యశ్రీ లాంటి అన్ని పథకాలు అమలు చేసింది అదేవిధంగా ఇప్పుడు రైతు భరోసా కార్యక్రమం 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు రైతన్నలకు రైతు భరోసా పథకం కింద సుమారు తొమ్మిది వేల కోట్లకు పైబడి ఈరోజు వరకు ఒక కోటి 44 లక్షల మంది రైతుల ఖాతాలో ఒక ఎకరం నుండి సుమారు 15 ఎకరాల వరకు రైతు భరోసా రైతన్నలకు నేరుగా ఈరోజు వరకు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ స్వామినాదు. ఎ ఈ ఓ లు. యశశ్విని.రైతులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్. ఉపాధ్యక్షులు రంగు మురళి. బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్. ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారామ్ నాయక్.కార్యకర్తలు బండారి వెంకన్న. రవి. సీనియర్ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలలో భాగంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దొంతికి పాలాభిషేకం







**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్.రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులూ దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, అనంతరం మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పనిచేస్తుందన్నారు,తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా సహాయం రైతులకు అందించడంతో పాటు రైతులకు రుణమాఫీ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ రైతులకు పంట పెట్టుబడి కోసం ఆర్థిక సహాయం అందించడం,వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం,వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడం. ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఈదునూరి ప్రభాకర్, పలసం రాములు, హుక్య, మిట్టు బాదవత్ సూర్య,బానోతు చిన్న,ఇటికాల సంజీవ, మెండె రవి,తిరునాళ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపిరెడ్డిగూడలో లైబ్రరీ భవనం స్లాబ్ పనులకు శ్రీకారం

**తొలి అక్షరం/కేశంపేట్, జూన్ 24:** కేశంపేట్ మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో నిర్మించబడుతున్న గ్రామ లైబ్రరీ భవనానికి సంబంధించి స్లాబ్ వేసే పనులు సోమవారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల్ శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్లాబ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మాజీ ప్రతినిధులు, కార్మికులు తదితరులు హాజరయ్యారు. లైబ్రరీ భవనం పూర్తయ్యిన తరువాత గ్రామంలోని విద్యార్థులకు మరియు పాఠకులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.లైబ్రరీ నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే ఇది ప్రజల వినియోగానికి అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారు.మాజీ సర్పంచ్ శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యకురాలు రాణి, శ్రవణ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శంకరయ్య, కుమ్మరి శ్రీను, బాలరాజు, ప్రైమరీ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.







# మహిళా శక్తికి నిదర్శనం

● ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కుల జలజ ● కమ్మదనం గ్రామంలో బీసీ సేన మహిళ కమిటీ ఎన్నిక

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జూన్ 24:** రోజు రోజుకి మహావృక్షంలో ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతూ ఉన్న మహిళల బీసీ సేన శక్తి రెట్టింపు అవుతున్న సమయం ఇది. సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలి బిసి అంటే వెనుకబడిన తరగతుల వాళ్ళు కాదు అన్నింటిలో మీకు వెనకాల మేమున్నాము మేము లేనిదే మీరు లేరు అని ప్రతి ఒక్క మహిళలో చైతన్యం తీసుకొని వస్తున్నా మన ఫరూక్ నగర్ మండలం అధ్యక్షురాలు జక్కుల జలజ తెలిపారు. ప్రతి ఒక్క గ్రామం కూడా అభివృద్ధి కావాలని. స్త్రీలే కాదు పురుషులు కూడా మేము ఒక మహా యుద్ధభేరిగా తరలి మీకు తోడుగా నిలబడతామని కమ్మదనం గ్రామస్తులు తెలియజేశారు.ముఖ్య అతిథులు జిల్లేడు చౌదరిగుడా మండలం మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, ఫరూక్ నగర్ మండలం మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ .గ్రామ కమిటీ సభ్యులు, అధ్యక్షురాలు. పిచ్చకుంట్ల శోభ, ఉపాధ్యక్షురాలు ధూండ్లపల్లి లక్ష్మమ్మ ప్రధాన కార్యదర్శి గుండ్రాతి లావణ్య, కార్యదర్శి గడ్డమీది లావణ్య సహాయక కార్యదర్శి దేవగిరి విజయంని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# ఊరు వాడ రైతు భరోసా సంబరాలు

- కేశంపేటలో రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి




**తొలి అక్షరం/కేశంపేట, జూన్ 24:** రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రం లో నిర్వహించిన రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోటో లకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోమ్మాయి గూడెం పాల సంఘం చైర్మన్‌గా బెల్లి లింగస్వామి ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 24:** కొమ్మయగూడెం గ్రామంలో నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం కి చెందిన అధ్యక్ష ఎన్నికలలో గత రెండు పర్యాయాలు విజయవంతంగా సేవలందించి పాల ఉత్పత్తిదారుల మన్ననలు పొంది పాల ఉత్పత్తిదారులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రతి సమస్యని పరిష్కరించుకుంటూ మదర్ డైరీ ప్రతి వార్షిక సమావేశంలో పాడి రైతుల సమస్యల కొరకై గలమెత్తి మాట్లాడి నిరంతరం వారి శ్రేయస్సు కోసమే అహర్నిశలు కష్టపడిన బెల్లి లింగస్వామి ని వరుసగా మూడవ సారి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ పాల సెంటర్ అభివృద్ధి కొరకై పాల వినియోగదారుల సమస్యలని పరిష్కరిస్తానని అన్నివేళలా వారి సహాయార్థం అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగింది వారికి ఇవే మా శుభాభినందనలు అలాగే నూతనంగా నియమితులు అయినటువంటి డైరెక్టర్లు బండ మధుకర్ రెడ్డి మోటె శ్రీనివాస్ గురజాల సుదర్శన్ రెడ్డి కందగట్ల రామచంద్రారెడ్డి సాగర్ల శేఖర్ గురజాల రామ్ రెడ్డి గురజాల నర్సిరెడ్డి కాసర్ల కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపినారు

## ఈనాడు.. వరంగల్ రిపోర్టర్ దత్తురెడ్డి హఠాన్మరణం చాలా బాధాకరం

**- నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 24:** ఈనాడు వరంగల్ రిపోర్టర్ దత్తు రెడ్డి మరణం చాలా బాధాకరం అని నలగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపినారు నల్లగొండ ఈనాడు బ్యూరో గా పనిచేసినప్పుడు తనతో అనేక ప్రజా సమస్యలపై చర్చించేవారని... తమ పత్రిక ద్వారా ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం, దృష్టికి తీసుకెళ్లేవారని.. తనతో వ్యక్తి గతంగా ఎంతో ఆత్మీయంగా ఉండేవారని..ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న అయన చిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరమని... అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు ని ప్రార్థిస్తున్నామని... కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి ని తెలియచేసారు.

## ఉచిత న్యాయ సేవలను ఉపయోగించుకోవాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం రామన్నపేట రైతు వేదిక మరియు అగి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ వచ్చిన రైతులకు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పారా లీగల్ వాలంటిరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ న్యాయం దృష్టిలో అందరూ సమానులే న్యాయానికి గొప్ప బీద అన్న తేడా ఉండదు అన్నారు. ఏ పౌరుడు ఆర్థిక కార ణాల మూలంగా గాని మరే ఇతర మూలంగా గాని మరే ఇతర బలహీనతలు మూలంగా గాని న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పో కూడదని అని అన్నారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ కి 10 మంది రైతులు హజరైనారని తెలియజేశారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి జన్మదినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా వివేరా హెూటల్స్ అధినేత మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భువనగిరి డివిజన్ అధ్యక్షులు సద్ది వెంక రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా శాలువాతో సత్కరించిన మాజీ మండల విద్యాధికారిఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పట్టణ డైరెక్టర్, బండారు రవివర్ధన్, జిల్లా కార్యదర్శి ఉపేందర్ రావు, జిల్లా డైరెక్టర్ హామీద పాషా, యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షులు విజ్ఞాన్ రామిరెడ్డి , సద్ది వెంకట రెడ్డి జన్మదినము సందర్భంగా వరుసగా మూడవ సంవత్సరము రక్తదాన శిబిరం మరియు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.

## రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రికార్డ్ స్థాయిలో రైతులకు భరోసా నిధులు మంజూరు చేసి 70 లక్షల మంది రైతులకు భరోసా ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం రోజు యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, టౌన్ అధ్యక్షులు బందరు బిక్షపతి గౌడ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, ఎలంధర్ రెడ్డి, ఏమైందో గౌడ్ కలకుంట్ల శేఖర్ గౌడ్, భాస్కర్,ములుగు నరసింహ, నువ్వుల రమేష్, నరేష్ నేత, పల్లెపార్టీ మహేష్, శీను, ఐలయ్య, తదితర మండల టౌను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.




# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ

**● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 24:** మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి వేగంగా భాగ్యం అందించాలని సూచి ంచారు.హాస్పిటల్ లోని మెడికల్, ఫీవర్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, పిరియాడిటిక్ ,జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ధ్రవిడ్, ఆలన సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్, హెూమ్ కేర్ లు తదితరులతో మాట్లాడారు వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పటల్లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్, మెడికల్ కాలేజ్ స్థితిగతులను తెలుసుకున్నారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అందుకు ప్రతినిత్యం కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేషెంట్లకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు.కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, తదితరులు ఉన్నారు.

# వరుణ దేవుని కటాక్షం కోసం మహిళల బతుకమ్మ ఆట పాట

**● బొడ్రాయి నాభి శిలకు ప్రత్యేక పూజలు చేసిన మహిళలు**

**● వానకురిసీ రైతులను కాపాడాలని తాజామాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడిపాడిన మహిళలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో కార్తెలు దాటుతున్నా కాలం లేక ఆందోళన చెందుతున్న అన్నదాతలు ఇటీవల కురిసిన చెదురుమదురు వానలకు విత్తనాలు వేసి వాన ఎప్పుడు పడుతుందన్న ఆందోళనతో మొగులు(ఆకాశం)కోసం ఎదురు చూపులు చూస్తున్న రైతులను కాపాడాలని వర్షం పడాలని కోరుతూ స్థానిక మహిళలతో కలిసి స్థానిక తాజామాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి ఆత్మకూరు(ఎం)పట్టణ కేంద్రం బొడ్రాయి నాభి శిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వానలు పడాలని బతుకమ్మకు చుట్టు కాముడు ఆడుతు పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డు సభ్యులు యాస విజయ, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు రచ్చ పల్లవి జ్ఞానేశ్వర్ నేత, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, గందె శ్రీలత సత్యనారాయణ గుప్తా, గడ్డం శారదా, మంజుల, యాస మానస, బండారు బాలమని, లోడి జ్యోతి, యాస అలివేల, పాశం అంజమ్మ, యాస లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు స్టాఫర్ దత్తురెడ్డి కుటుంబాన్ని యాజమాన్యం, ప్రభుత్వం ఆదుకోవాలి

**● టీజేయు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా డిమాండ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** ఈనాడు స్టాఫర్ దత్తు రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక నివాళులు తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు స్టాఫర్ దత్తు రెడ్డి గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టాపర్ గా మరియు ఇటీవల కాలంలో వరంగల్లో విధులు నిర్వహిస్తున్నారని, సోమవారం రోజున గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. అనేక మంది రిపోర్టర్లు విధి నిర్వహణలో, అనారోగ్యానికి గురై, యాజ మాన్యాల ఒత్తిడికి, ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో, చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల యొక్క బతుకులు భరోసా లేకుండా పోయిందని, ప్రభుత్వం కల్పించిన హెల్త్ కార్డులు ఎక్కడ పని చేయకపోవడం ప్రభుత్వం నుంచి కానీ యాజమాన్యం నుంచి కానీ ఎలాంటి గౌరవేతనం కానీ లేకపోవడంతో సమస్యలతో కొట్టుమిట్టాడుతూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్టాఫర్ దత్తు రెడ్డి కుటుంబానికి ఈనాడు యాజమాన్యం,ప్రభుత్వం కుటుం బాన్ని ఆదుకోవాలని కోరారు.టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకు లు సుక్క అశోక్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 24:** ఈనెల16వ తారీకు నుండి 24వ తారీఖు వరకు తొమ్మిది రోజులలోతొమ్మిది వేలకోట్లు రైతులకు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఒక కోటి 49లక్షల39 వేల111ఎకరాలకు రైతు భరోసా నిధులు రైతులకు ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రతిఒక్క రైతు ఆనందోత్సవాలతో సంబరాలుజరుపుకుంటున్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పిలుపుమేరకు మండలంలోని రామన్నగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ సంబరాలు నిర్వహించారు కాంగ్రెస్.పార్టీ నాయకులు రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి.మహబూబ్ ఖాన్ మాట్లా డుతూ. వర్షాకాలంలో రైతులందరూ వ్యవసాయం చేసుకొనుటకు విత్తనాలు, దుక్కులు,దున్నడము, ఎరువులు,పిచికారి మందులకు తదితర పనులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వము రైతులకు రైతుభరోసా సకాలంలో అందించడం జరిగిందని ఆయన అన్నారు కార్యక్రమంలో తోకల వెంకట్ రెడ్డి. శ్రీనివాస్ నరేందర్ రంగయ్య. ఉప్పల శ్రీను. శంకర్. ఉప్పలయ్య. మల్లయ్య. రైతులుతదితరులు పాల్గొన్నారు. అనంతరం నరసింహుల పేట మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అంబేద్కర్ సెంటర్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించినట్లు మండల అధ్యక్షులు రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శోభనాద్రిపురం అసిఫ్ నహర్ కాలువ నూతన వంతెన వద్ద సిసి రోడ్డు నిర్మించాలి

**● సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన**





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 24:** శోభనాద్రిపురం గ్రామంలో ఉన్న అసిఫ్ నహర్(రాచకాల్వ) నూతన వంతెన వద్ద రోడ్డుకు ఇరువైపులా సిసి రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ ఎండి రషీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నూతన వంతెన వద్ద నిరసన తెలపడం జరిగింది.మాట్లాడుతూ 2022లో గత ప్రభుత్వం హయాంలో 65 లక్షలతో నూతన వంతెన నిర్మించినా రెండు వైపులా కేవలం మట్టి పోసి వదిలిపెట్టడంతో అధిక వర్షాలు పడినప్పుడు మట్టి కొట్టుకపోయి గుంతల మయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. గతం నుండి పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యాయని ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయని, ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సమస్య పరిష్కారం చేసి నిధులు వెచ్చించి రోడ్డుకి ఇరువైపులా సిసి రోడ్డు నిర్మించి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, నాయకుల కొమ్ము అంజయ్య, బోడిగే వెంకటేష్,ఎండి లతీఫ్, బీంపాక ప్రశాంత్,ఇర్వి రవి కుమార్,వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలే...

**● కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** మొదటినుండి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలేనని, రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తన చిత్త శుద్ధి చాటుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఉన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతు ఖాతాలో జమ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అనిపించుకున్నారని ఆయన అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 బోనస్, ఎకరానికి ఆరువేల రూపాయల చొప్పున రైతు భరోసా, రైతు బీమా కార్యక్రమాలను అమలు చేశారని ఆయన తెలిపారు. ఒక లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలలో చేయలేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త నరసింహారెడ్డి, జేల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, మాదురి జ్యోతి, బొడ్డు సురేందర్ రావు, కోట సుధాకర్, ఎండి నాసర్, గోదాసు శ్రీమ న్నారాయణ, గౌలుసుల ప్రసాద్, బొడ్డుపల్లి లింగయ్య, చల్ల ప్రకాష్, నవీన్, గంపల రామ చంద్రారెడ్డి, మీర్జా బషీర్ బేగ్, ఉప్పు ప్రకాష్, మన్సూర్ అలీ, నోముల ప్రవీణ్, రైతులు తదితరులున్నారు.





# హక్కుల సాధన కోసం గొర్ల కాపర్లు ఐక్యం కావాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** గొర్రెలు మేకల పెంపకందారులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా పిలుపునిచ్చారు.మంగళవారం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆత్మకూరు(ఎం) మండల సదస్సు పిఎస్ గార్డెన్లో గునమోని స్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గొర్ల కాపరులు అనేక సమస్యలతో రకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా కెసిఆర్ ప్రభుత్వం గొర్ల పంపిణీ పథకం ప్రకటించింది.సగం మందికి పంపిణీ చేసి మిగతా సగం మందితో డీడీలు కట్టించుకుని పంపిణీ చేయకుండా మోసం చేసింది.గత ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయలేదని, అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 15 .16.17 పెట్టింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టించుకున్న డీడీలను వాపస్ ఇచ్చింది తప్ప గొర్ల పంపిణీ చేయలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గొర్ల కాపరుల అకౌంట్లో రెండు లక్షల నగదు బదిలీలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తీర్మానాలు:కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండు లక్షల నగదు బదిలీనిగొర్ల కాపర్ల అకౌంట్ లో వేయాలి.ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలి.గొర్లు మేకలకు ప్రభుత్వమే ఉచిత భీమా సౌకర్యం కల్పించాలి.ఈ తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. పారుపల్లి జెవివో పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి జిఎంపిఎస్ సమయ పాలన పాటించకుండా విధులకు హాజరుకాని పారుపల్లి జేవిఓపై శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని యాదాద్రి కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు(ఎం) మండల తహాసీల్దార్ కార్యాలయం ముందు జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలకు ఉచిత నట్టల మందులు పంపిణీ చేయాలని వీధికుక్కల నుండి గొర్రెలను కాపాడాలని, చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన స్వామి,నరాముల గణేష్,మజ్జిగ రాంబాబు, కవిడె నర్సింహ్మా,మర్యాల వెంకటేష్, దయ్యాల క్రిష్ణమూర్తి,కవిడె శ్రీను, చిన్నం యాదయ్య,దుర్గం యాదమల్లు,కొసన శ్రీశైలం,చిన్నం లక్శయ్య,దయ్యాల బీరయ్య, కోరె యాదగిరి,మల్లయ్య పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యంపై విస్తృత ప్రచారం కల్పించాలి

**● జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 24:** మంగళవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆప్తాలమిక్ ఆఫీసర్స్ తో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఆప్తాలమిక్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ పిల్లలకు, కంటికి సంబంధించిన వ్యాధులు గుర్తించడం, సమస్యలు ఉన్నవారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి, మరియు రీజినల్ కంటి ఆసుపత్రి వరంగల్ కి చికిత్స నిమిత్తం పంపించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు కంటి ఆరోగ్యం పై విస్తృత అవగాహన కల్పించి, స్క్రీనింగ్ శిబిరాలు, అలాగే అవసరమైన చికిత్సలు,రిఫరల్ చేయడం జరుగుతుందని, ప్రత్యేకంగా గ్రామీణ, పాఠశాలలకు వెళ్లే పిల్లలు, కంటి సమస్యల నిర్ధారణ, మైయోపియా, హైపర్మెట్రోపియా, కటారాక్ట్ వంటి వ్యాధుల గుర్తింపు కోసం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అవసరమైతే సర్జరీలకు ఉచిత రిఫరల్ చేయబడుతుంది అని అన్నారు.అలాగే, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పిహెచ్సి) పరిధిలో కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, విద్యార్థుల కంటి పరీక్షలు, మరియు వార్షిక రీచెకప్‌లు నిర్వహించడం జరుగుతుందని, కంటి సమస్యలు ఉంటే ఆలస్యం లేకుండా పార్సిల్ చేయించుకోవాలని,డాక్టర్ సలహా లేకుండా కంటి డ్రాప్స్ వాడకూడదని, చిన్నారులకు పాఠశాల వయసులోనే కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా ప్రజలు తమ కంటి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి, ఏవైనా సమస్యలు ఉన్న సందర్భంలో సమీప ఆప్తాలమిక్ ఆఫీసర్‌ను సంప్రదించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆప్తాలమిక్ ఆఫీసర్స్, సుబ్బలక్ష్మి,జ్యోత్స్న రాజ్ కుమార్, కృష్ణ, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి. రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, పాల్గొన్నారు.

# మాటూర్ రైతువేదికలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పసన్ బండ్రు శోభారాణి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం మాటూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి , అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ,పిడి నాగిరెడ్డి ,ఏడిఎం శాంతి నిర్మల ,ఎంఏఓ రమాదేవి ,ఎంఆర్వో నాగ దివ్య మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు, రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతు భరోసా సంబరాల కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని ఆత్మకూరు, కాప్రాయిపల్లి మరియు పల్లెర్ల క్లస్టర్ రైతు వేదికలలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు రైతు భరోసా పథకం ప్రయోజనాలను వివరించడంతో పాటు, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వివరంగా వివరించారు. పథకం అమలులో ప్రభుత్వ నిబద్ధతను స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతుల విజయ కథనాలు ప్రస్తావించబడ్డాయి. వివిధ గ్రామాల రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ పథకం వల్ల కలిగిన లాభాలను వివరించారు. వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించేందుకు అవసరమైన సూచనలు వినిపించడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చ జరిగింది. రైతులు కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారి రాజారామ్ ,ఎంపిడిఓ జె రాములు నాయక్ ,ఎంపీఓ పద్మావతి , పిఎసిఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి , తాజామాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల వ్యవసాయాధికారి పూజ ,ఏఈఓ మనీష, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి

**● కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి ● ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు ● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు**

**● ఎంఎస్పీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**● ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** భారతదేశం కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులుఎంఎస్పీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు అన్నారు.మోటకొండూర్ మండలం మోటకొండూర్ పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ముఖ్యుల సమావేశం పట్టణ నాయకులు కొంపల్లి పరుశురామ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ "మంద కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు.ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు. వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మంద కృష్ణ మాదిగ అందించారు.అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో బాగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతనమై మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించా లని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీ ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ అధ్యక్షులునల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు నర్సింహులు మాదిగ, బొట్ల పెద్ద శ్రీను మాదిగ,మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు నరేష్ మాదిగ,వంగపల్లి నరేష్ మాదిగ, కొంపల్లి పరుశురామ్ మాదిగలుపాల్గొన్నారు.

# కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలే...

**● డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్**



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 24:** మొదటినుండి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలేనని, రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తన చిత్త శుద్ధి చాటుకుందనిడోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ అన్నారుఅనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆయన ధన్యవాదాలు తెలిపారు తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతు ఖాతాలో జమ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అనిపించుకున్నారని ఆయన అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 బోనస్, ఎకరానికి ఆరువేల రూపాయల చొప్పున రైతు భరోసా, రైతు బీమా కార్యక్రమాలను అమలు చేశారని ఆయన తెలిపారు. ఒక లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలలో చేయలేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో సర్పంచ్లు జడ్పిటిసిలు ఎంపీటీసీలు విజయవంతంగా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు



# రైతు భరోసా విజయోత్సవాలలో సీఎం ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా రైతు భరోసా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు బర్రె జహంగీర్ , తంగళ్లపల్లి రవికుమార్, బద్ధం వాసుదేవ రెడ్డి, మంగ ప్రవీణ్, వెలిమినేటి సురేష్ ,గణేష్ రెడ్డి, కనకుంట్ల కొండల్ మరియు చందు క్యాసగల్ల , శ్రీనివాస్, పిట్టల వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు వేదిక ఎదుట రైతు సంబరాలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండలం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా 9,000 కోట్ల రూపాయలను అకౌంట్లో వేసిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు(ఎం) మండలంలోని రైతులు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక రైతు వేదిక వద్ద స్వీట్స్ పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా , వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మండల బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, నర్సిరెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు , రంగ స్వామి, యెలగందుల శ్రీను, కోరే మల్లేశం, కొండపల్లి ముత్యాలు, దిగోజు యాదగిరి, పబ్బతి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి

**● శుభాకాంక్షలు తెలియజేసిన కీసర జర్నలిస్టులు**

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 24:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకటరెడ్డి. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక కీసర మండలం పరిధిలోని జర్నలిస్టులు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డికి ఘనంగా పూలమాలలు వేసి సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు తమ అభిప్రాయ విషయాలను వెల్లడిస్తూ గతంలో కమిషనర్లు అక్రమార్కులకు వంతపాడుతూ అక్రమ నిర్మాణాలకు కి సహకరించారని అలా కాకుండా ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చే విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిక్కచ్చిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి మాట్లాడుతూ తన ఆధీనంలో ఉన్న పనిని చట్టపరంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని అవినీతికి అక్రమాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకునేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజే అధ్యక్షుడు అమర్, ఎండి రియాజ్, రాము, చిత్తారి రాజు యాట రాజు, కడారి శ్రీనివాస్ పాల్గొన్నారు.





## మంథనిలో తాళం వేసిన ఇంటిలో దొంగల చొరబాటు

**తొలి అక్షరం/మంథని:జూన్24:** మంథనిలోని దొంతుల వాడలో ఐరన్ హార్డ్వేర్ షాప్ యజమాని ఇల్లందుల వెంకన్న ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు చొరబడి విలువైన దాదాపు కిలో వెండి రూ.ముప్పై వేల నగదుతో పాటు పలు విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. సమాచారం అందుకున్న మంథని ఎస్ఐ డేగ రమేష్ తెల్లవారు జామున ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మంథనిలో చుట్టుపక్క గ్రామాల్లో పోలీసుల పెట్రోలింగ్, పర్యవేక్షణ కరువైందని కొద్దిరోజుల క్రితం ధర్మారం గ్రామంలో ఒంటరిగా సహజీవనం చేసుకున్న మహిళపై గుర్తు తెలియని దుండగులు మెడలో ఉన్న గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన మరు వక ముందే, ఇప్పుడు మళ్లీ ఈ సంఘటన పునరావృతం అయిం దని పోలీ సుల తీరుపై స్థానిక ప్రజానీకం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం



**తొలి అక్షరం/మహా ముత్తారం,జూన్ 24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం లో భాగంగా ఈనెల 16 నుండి 24 తేదీ వరకు తొమ్మిది రోజుల లోపల 9,000 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మీద రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహాముత్తారం మండలానికి రైతు భరోసా పథకం కింద 11357 మంది రైతులకు మొత్తం 17,04,90,267 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ కావటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గడ్డం అనుష తెలిపారు. ఏఈవోలు శివకృష్ణ, ప్రవళిక, శశివర్ధన్ మరియు మండలానికి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్‌లో నూతన కమీషనర్ నియామకం




**తొలి అక్షరం/మంథని:జూన్24:** మంథని పురపాలక సంఘం నూతన కమీషనర్ గా సీహెచ్ వెంకన్న నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో భాగంగా వెంకన్న మంథని మున్సిపల్ గ్రేడ్ 3 కమీషనర్ గా నియమితులయ్యారు..

## రైతు వేదికలో రైతు నేస్తం విజయోత్సవాలు

**తొలి అక్షరం/ధర్మారం:** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బొట్ల వనపర్తి గ్రామంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు ముఖ్యమంత్రి రైతులతో వీడియో కాన్ఫిడెన్స్ ముఖాముఖి మాట్లాడడం రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది ఆయన మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం వల్లే చిన్న వయసులోనే సీఎం అయ్యానని ప్రజా ప్రభుత్వంలో తొలి ప్రాధా న్యత రైతుల ని అన్నారు ఆ తర్వాత మహిళలు ఉద్యమకా రులని రైతు నేస్తం కార్యక్రమంలో చెప్పారు ఎన్నికల సమయం లో చెప్పిన ట్టుగానే రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 500 బోనస్ తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్లు రైతు భరోసా రూపంలో రైతుల అకౌంట్లో వేసామని అన్నారు



# మోటారు వాహనాల చట్టం(ఎంవి యాక్ట్) రద్దు చేయాలి

- **జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు**
- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్ రెడ్డి**



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి(మహేంద్ర), జూన్24:** రవాణా రంగ కార్మికులకు నష్టం కలిగించే మోటారు వాహనాల చట్టం (ఎంవి యాక్ట్)) 2019ని తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు జి. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ లోని సుందరయ్య భవన్‌లో జరిగిన రవాణా రంగ కార్మికుల సమావేశానికి ట్రాన్స్‌పోర్ట్ జిల్లా కన్వీనర్ ధారావత్ భాను నాయక్ అధ్యక్షత వహించారు. **మోటారు వాహనాల చట్టం -కార్మికుల ఆందోళనలు:** హసీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ....2019 మోటారు వాహనాల చట్టం వాహనదారులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు. ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి బహుళజాతి సంస్థలు రవాణా రంగంలోకి ప్రవేశించడం వల్ల రవాణా కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని, ఈ చట్టం వారి ప్రయోజనాల కోసమే తీసుకురాబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. **తెలంగాణ ప్రభుత్వానికి డిమాండ్లు:** రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. **కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు:** నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, అవి సంఘటిత, అసంఘటిత కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. **జూలై 9 సమ్మెకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి:** మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనగా జూలై 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రవాణా రంగ కార్మికులంతా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని రాగుల రమేష్, ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు మందుల శ్రీనివాస్, జి.సంపత్,రవీందర్, ఎండి.సుధన్, జి.కుమార్,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేయాలి

- **డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా..**
- **విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
- **డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, సూర్య ప్రకాష్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 24:** మహబూ బాబాద్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధుల తక్షణమే విడుదల చేయాలని డి ఎస్ ఎఫ్ ఐ అధ్వర్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల భారీ ధర్నా నిర్వహించారు..ఈ సందర్భంగా డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 5 కోట్ల వరకు పెండింగ్ లో ఉన్నాయని,వాటిని విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం,పట్టించుకోవడం లో జిల్లా అధికారులు విఫలం అయ్యారని తెలిపారు. ఈ విద్య సంవత్సరం విద్యార్థులు పాఠశాలలకు వెళ్తే యాజమాన్యం వెళ్లగొడుతున్నారని,గిరిజన జిల్లాలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేయకపోవడం చాలా దారుణమని తెలిపారు. అధికారుల పిల్లలేమో ఏసీ తరగతులలో చదువుతున్నారని,గిరిజన, దళిత బిడ్డలేమో రోడ్ల పై ధర్నా చేయడం చాలా సిగ్గు గా ఉందని అన్నారు.. ప్రజ పాలనలో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని, ఇది ప్రజా పాలన కాదు ముమ్మాటికి విద్య వ్యతిరేక పాలన అని అన్నారు. దాదాపు 2 గంటల పాటు ధర్నా నిర్వహించారు. పోలీసుల చొరవతో ధర్నా విరమించి కలెక్టర్ ని కల్పిస్తామని చెప్పి కలెక్టర్ కనీసం చూడకుండా వెళ్ళిపోయాడు. అని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ నిర్లక్ష్య వైఖరి పట్ల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు.. అనంతరం డీఈవో వినతి పత్రం అందజేశారు,సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ నేతలు శివవర్మ, దేవేందర్,జవహర్ ,మోహన్, నాగేష్,రాకేష్, ప్రవీణ్,నితిన్,విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రూ.300తో క్యాన్సర్‌కు చికిత్స

- **ప్రకృతి వైద్యుడి అద్భుత సేవలు**







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై24:** క్యాన్సర్ ఏ దశలో ఉన్నా కేవలం రూ.300తో చికిత్స అందిస్తూ వేలాది మందికి ప్రాణం పోస్తున్న ఒక గొప్ప వైద్యుడి గురించి తెలుసుకుందాం. ఆధునిక వైద్యంతో పాటు ప్రకృతి వైద్యం కూడా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్న నేటి రోజుల్లో కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఎన్.ఎస్. నారాయణ మూర్తి అనే ఒక వైద్య నారాయణుడు తమ అద్భుతమైన సేవలతో ఎంతో మంది క్యాన్సర్ రోగుల పాలిట దైవంగా మారారు. చెట్ల బెరడు,వేర్ల నుండి తయారుచేసిన మందులతో కేవలం రూ.300 నామమాత్రపు రుసుముతో క్యాన్సర్‌తో పాటు అనేక ఇతర వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు. నారాయణ మూర్తి హిందీ,కన్నడ భాషల్లో మాట్లాడగలరు. తెలుగు అర్థం చేసుకుంటారు. స్కానింగ్ రిపోర్ట్స్ ఉంటే మంచిది, లేకపోతే రోగిని చూసి మందు ఇస్తారు. క్యాన్సర్‌తో పాటు ఇతర రోగాలకూ చికిత్స అందిస్తారు. మందు వాడే విధానాన్ని కరపత్రం రూపంలో అందిస్తారు. ఫోన్ నెంబర్ ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా వెళ్లడమే మంచిది. **చికిత్సా విధానం ముఖ్యమైన సూచనలు: అపాయింట్‌మెంట్ అవసరం లేదు:** ఇక్కడ అపాయింట్‌మెంట్ విధానం లేదు. క్యూలో ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేక శ్రద్ధ: చాలా సీరియస్ స్థితిలో ఉన్న రోగులకు ప్రత్యేకంగా క్యూని ఆపి, ముందుగా చూసి మందులు అందిస్తారు. **18 రకాల క్యాన్సర్లకు చికిత్స:** ఏ దశలో ఉన్న క్యాన్సర్‌కైనా వారు నిర్ధారణ చేసి మందులు ఇస్తారు. **రోగి వెళ్ళనవసరం లేదు:** రోగి స్వయంగా వెళ్లాల్సిన అవసరం లేదు. రిపోర్ట్స్‌తో పాటు రోగి పరిస్థితి తెలిసిన వారు ఒక్కరు వెళ్తే సరిపోతుంది. రోగి వెళ్లగలిగే స్థితిలో ఉంటే వారు రోగిని స్వయంగా చూస్తారు. అంతర్జాతీయ గుర్తింపు: ఇతర దేశాల నుండి కూడా ఎంతో మంది రోగులు చికిత్స కోసం ఇక్కడికి వస్తున్నారు. **సందర్శన వేళలు:** గురువారం, ఆదివారం మాత్రమే ఉదయం 8గంటల నుండి అందరినీ చూసి, మందులు ఇచ్చే వరకు, అర్ధరాత్రి అయినా సరే అక్కడే ఉంటారు. **క్యూ విధానం:** గురువారం మందు పొందాలంటే బుధవారం ఉదయం నుండే క్యూ మొదలవుతుంది. ఆదివారం మందు పొందాలంటే శనివారం ఉదయం నుండే క్యూ మొదలవుతుంది. **అందరికీ సమానత్వం:** కోటీశ్వరులైనా, పేదవారైనా అందరూ అక్కడ సమానమే. **వసతి, రవాణా సౌకర్యాలు:** శివమొగ్గ (షిమోగా) లో లాడ్జింగ్‌లు, హోటల్స్, ట్యాక్సీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. శివమొగ్గ నుండి నర్సిపురకు 60 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఆసుపత్రికి నేరుగా ప్రైవేట్ బస్సు సౌకర్యం కూడా ఉంది. ఎన్.ఎస్. నారాయణ మూర్తి క్యాన్సర్ ట్రీట్‌మెంట్ సెంటర్ సంప్రదింపుల కోసం: 08183-258033. ఈ అద్భుతమైన సేవ గురించి అందరికీ తెలియజేయడం ద్వారా ఎంతో మంది క్యాన్సర్ రోగుల జీవితాల్లో వెలుగు నింపవచ్చు.

# టిపివిఎంఎస్ వార్షికోత్సవానికి కిషన్ రెడ్డికి ఆహ్వానం

- **యాదగిరిగుట్టలో మూడు రోజుల వేడుకలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్24:** తెలంగాణ పారంపర్య వైద్య మహా సంఘం తమ ప్రథమ వార్షికోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానించింది. ఈ వేడుకలు జూలై 4, 5, 6 తేదీలలో యాదగిరిగుట్టలో మూడు రోజుల పాటు జరగనున్నాయి. సంఘం నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర పారంపర్య వైద్య రాష్ట్ర అధ్యక్షులు దొంతి యాత్రి మహర్షి,సంఘం రాష్ట్ర కోశాధికారి తోవిటి దుర్గారాణి,సంఘం సీనియర్ నాయకు లు పండిట్ శ్రీనివాస్‌కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తెలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధాలను పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు.



ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

---




## కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

● స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు

**న్యూఢిల్లీ,జూన్:** కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్– ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

## ట్రంప్ ప్రకటనపై సానుకూలత




### - యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం

**టెహ్రాన్,జూన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు.'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించా యని చెబు తూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

## ఉత్తీర్ణత మెరుగు.. నైపుణ్యాల తరుగు

'విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాంబీ పాత్రత్వాత్ ధనమాప్నోతి, ధనాత్ ధర్మం తతః సుఖం అంటే, విద్య వినయాన్ని ఇస్తుంది, వినయంతో వ్యక్తి పాత్రత (యోగ్యత) పొందుతాడు. పాత్రత వలన ధనం వస్తుందిబీ ధనంతో ధర్మం, ధర్మంతో చివరికి సుఖం లభిస్తుంది. ఇంతటి విశిష్టతను కలిగిన విద్య భగవంతుడు మనిషికి ప్రసాదించిన గొప్ప జ్ఞానసంపద. విద్య ఒక దేశ మానవ వనరుల నిర్మాణ సాధనం మాత్రమే కాదు, ఆ దేశ సంస్కృతి, సమాజ నిర్మాణం, ఆర్థిక అభివృద్ధికి ఆధారంగా నిలిచే మూలస్తంభం కూడా. విద్య విద్యార్థులను పట్టభద్రులుగా తయారుచేసే ప్రక్రియ మాత్రమే కాదు, శాస్త్ర జ్ఞానంతోపాటు విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా, నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది పటిష్టమైన దేశనిర్మాణంలో కీలకపాత్రను పోషించే జ్ఞానభాండాగారం కూడా. విద్య పాఠ్యపుస్తకాల పఠనంతో ముగిసే అభ్యాసం మాత్రమే కాదు, ఆలోచనాశక్తిని వికసింపజేసి, జ్ఞానాన్ని ప్రసాదించి, సరైన జీవనమార్గాన్ని ఉపదేశించే గొప్ప మార్గదర్శి.భారతదేశానికి విద్యతో ఉన్న అనుబంధం చారిత్రికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా చాలా అపారమైనది. భారతీయ జ్ఞానసంపద ప్రాచీన కాలంలోనే ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే స్థాయిలో విస్తరించి ఉండేది. అనాదిగా భారతదేశం జ్ఞానభూమి, విద్యాక్షేత్రంగా ప్రఖ్యాతి గాంచింది. 'సర్వేపి విద్యా సర్వత్ర గమ్యం' అనే తత్త్వంతో, విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాక, జీవన మౌలికంగా భావించిన దేశం భారతదేశం. అయితే, కాలక్రమేణ పాలనా విధానాల మార్పులు, సామాజిక పరిణామాలు, ప్రపంచీకరణ వంటి ప్రభావాలతో భారతీయ విద్యా విధానం ఎన్నో రూపాంతరాలు చెందుతూ వస్తున్నది. భారతీయ విద్యా వ్యవస్థకు మూలం గురుకుల పద్ధతి. ఇందులో విద్యార్థి గురువుతో నివసిస్తూ విజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం అనే మూడు మూలస్థంభాలపై విద్యను ఆచరణాత్మకంగా అభ్యసించేవాడు. వేదాలు, ఉపనిషత్తులు, అర్థశాస్త్రం, ఖగోళశాస్త్రం, వైద్యశాస్త్రం వంటి శాస్త్రాలు బోధించబడేవి. విద్యార్థులు క్రమశిక్షణ, ధ్యానం, సేవ, సత్యం వంటి విలువలతో విద్యను సమగ్రంగా అభ్యసించేవారు. ఇస్లామీయ పాలనలో మదర్సాలు ప్రధాన విద్యా కేంద్రాలుగా మారాయి. వీటిలో అరబిక్, ఫార్సీ భాషలతోపాటు ఇస్లామీయ ధర్మశాస్త్రాలు బోధించబడేవి. సాధారణ ప్రజలు



విద్యలో పాల్గొనే అవకాశం తగ్గింది. ఖగోళ శాస్త్రం, వైద్యం, సాహిత్యం, కళల అభివృద్ధి కొనసాగింది. 1835లో మకాలే ప్రవేశపెట్టిన విద్యా విధానం భారతీయ విద్యను ప్రగాఢంగా ప్రభావితంచేసింది. ఉద్యోగాలకే విద్యను లక్ష్యంగా చేస్తూ, పాఠశాలలు, కళాశాలల ద్వారా పరీక్షల ఆధారిత వ్యవస్థ రూపొందించబడినది. జ్ఞానాన్ని మార్కుల రూపంలో అంచనా వేసే ధోరణి మొదలైంది. భారతీయ భాషలు, సంప్రదాయ పాఠ్యాంశాలు మరుగున పడి, ఇంగ్లీష్ మాధ్యమం ప్రాధాన్యతను సంతరించుకున్నది. గురుకులాల స్థానాన్ని పాఠశాలలు, కళాశాలలు ఆక్రమించాయి.స్వాతంత్ర్యానంతరం విద్య అందరికీ సమానంగా అందించాలనే దృష్టితో జాతీయ విద్యా విధానాలు (ఎన్ఇపి) ప్రవేశపెట్టబడ్డాయి. ప్రాథమిక హక్కులపై దృష్టి, స్థానిక భాషల్లో బోధన, నైతిక విలువల ప్రాధాన్యం, సాంకేతిక వినియోగం, వెనకబడిన వర్గాల పిల్లలకు ప్రోత్సాహం వంటి అంశాలు ఇందులో ప్రతిఫలించాయి. నేటి విద్యా విధానం కాలంతోపాటు వేగంగా మార్పు చెందుతున్నా, ఆ మార్పు దిశలో ఎన్నో నిగూఢ లోపాలు కనబడుతున్నాయి. విద్యకు మూలమైన జ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసాలకు ప్రాధాన్యత తగ్గి, మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలకే ప్రాధాన్యత పెరుగుతున్నది. విద్యార్థికి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకూ కొనసాగే ఒకే ఒక్క దినచర్యగా విద్య మారడంతో విద్యార్థులు మానసికంగా, శారీరికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.విద్యార్థులు పాఠ్యాంశాన్ని 'ఎందుకు నేర్చుకోవాలి?' అన్న జిజ్ఞాస లేకుండా, కేవలం ఉత్తీర్ణత కోసం గుర్తుపెట్టుకోవాల్సిన అంశంగా మాత్రమే భావిస్తున్నందువల్ల సొంతంగా పరిశీలించటం, ఆలోచించటం, ఆచరించటం వంటి సామర్థ్యాలను క్రమంగా కోల్పోతున్నారు. ఉన్నత పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు బోధించే విద్యను విద్యార్థికి కీలకమైన దశగా చెప్పవచ్చు. ఎందుకంటే, ఈ దశలో నేర్చుకునే పాఠ్యాంశాల్లోని ప్రాథమిక భావాలు, సూత్రాలు, సిద్ధాంతాలు, భాషా వ్యాకరణం, వ్యక్తిత్వ వికాసం విద్యార్థి భవిష్యత్తు విద్యకు అత్యంత మూలాధారమైనవి.

## చైతూ 25వ సినిమా..
# హిట్ కాంబో రిపీట్




అక్కినేని నాగ చైతన్య తన కెరీర్‌లో మైలురాయి సినిమాకు సిద్ధమవుతున్నారు. ఆయన 25వ చిత్రానికి సంబంధించిన వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. గతంలో నాగ చైతన్య, సమంత జంటగా 'మజిలీ' వంటి హిట్ చిత్రాన్ని అందించిన దర్శకుడు శివ నిర్వాణ ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. నిర్మాణ సంస్థ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లే పనుల్లో నిమగ్నమై ఉందని, దర్శకుడు శివ నిర్వాణ ప్రస్తుతం సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నారని తెలిసింది. 'మజిలీ' తర్వాత నాగ చైతన్య, శివ నిర్వాణ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

ఈ చిత్రాన్ని హృద్యమైన, భావోద్వేగభరితమైన యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దనున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ ఏడాది చివరి నాటికి సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించాలని దర్శక నిర్మాతలు యోచిస్తున్నారు. నాగ చైతన్య కెరీర్‌లో 25వ సినిమా కావడం, విజయవంతమైన కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ప్రేమలో మునిగితే, తికమక ఖాయం



గత కొన్నాళ్లుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, త్రిష కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్నాయి. విజయ్, త్రిష ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని పుకార్లు బాగా వస్తున్నాయి. ఆ పుకార్లకు తగ్గట్టుగానే త్రిష రీసెంట్ గా విజయ్ పుట్టినరోజున ఇద్దరూ కలిసి దిగిన ఓ స్పెషల్ ఫోటోను షేర్ చేస్తూ దానికి హగ్ ఎమోజీని జోడించి మరీ అతనికి విషెస్ తెలిపింది. అక్కడితో అయిపోలేదు. త్రిష షేర్ చేసిన ఆ ఫోటోకు ఆమె తల్లి కూడా లవ్ సింబల్స్ ను యాడ్ చేసి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టింది. దీంతో త్రిష, విజయ్ మధ్య ప్రేమ నడుస్తుంని అందరూ ఫిక్సై పోయారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని పలుమార్లు మీడియాలో వార్తలొచ్చినప్పటికీ ఈ విషయంపై వారిద్దరూ ఎప్పుడూ ఖండించకపోవడం గమనార్హం.అయితే ఈ రూమర్లపై ఇప్పుడు త్రిష ఇన్‌డైరెక్ట్ గా రెస్పాండ్ అయింది. ఇన్‌స్టాలో త్రిష ప్రేమపై ఓ ఓ స్టోరీ పెట్టగా ఇప్పుడు ఆ స్టోరీ హాట్ టాపిక్ గా మారింది. ప్రేమలో మునిగిపోతే, అది మిగిలిన అందరినీ తికమకకు గురిచేస్తుందని ఆ స్టోరీలో త్రిష పోస్ట్ చేసింది. త్రిష, విజయ్ ప్రేమలో ఉన్నారని వార్తలు ఎక్కువవుతున్న నేపథ్యంలోనే త్రిష ఈ స్టోరీ పెట్టిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే త్రిష, విజయ్ లవ్ లో ఉన్నారనే వార్తలు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. ఎప్పట్నుంచో ఈ గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ కలిసి ప్రయాణించడం, హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా ఆ వార్తలకు ఆజ్యం పోశాయి. త్రిష, విజయ్ కలిసి మొదటిసారిగా 2004లో గిల్లీ అనే సినిమాలో నటించగా, ఆ తర్వాత 2006లో ఆది అనే సినిమా చేశారు. రీసెంట్ గా లియో సినిమా చేయగా, గతేడాది విజయ్ నటించిన గోట్ సినిమాలో కూడా త్రిష స్పెషల్ సాంగ్ చేసింది. తన ఇన్నేళ్ల కెరీర్లో ఎప్పుడూ చేయని స్పెషల్ సాంగ్ కూడా త్రిష విజయ్ కోసమే చేసిందని వార్తలొచ్చిన సంగతి తెలిసిందే.

# వెంకీ 365 రోజులు.. 4 సినిమాలు



సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న విక్టరీ వెంకటేష్, రీసెంట్ గానే రానా నాయుడు వెబ్‌సిరీస్ సీజన్2తో ప్రేక్షకులను పలకరించాడు. మొదటి సీజన్ తో వెంకీ ఇమేజ్ కు జరిగిన డ్యామేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఈ సీజన్ ను మరింత జాగ్రత్తగా తెరకెక్కించారు. రానా నాయుడు2 తో ఆడియన్స్ ను అలరించిన వెంకీ ఇప్పుడు యంగ్ హీరోలకు పోటీగా సినిమాలను లైన్ లో పెట్టాడు. ప్రస్తుతం వెంకీ చేతిలో ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. అయితే వెంకీ చేతిలో ఉన్న ఈ నాలుగు సినిమాలు సంవత్సరం కాలంలో రానుండటం విశేషం. వాటిలో ముందుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న మెగా157 రానుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాలో వెంకటేష్ క్యామియో చేయనున్నాడని తెలిసిందే. ఈ మూవీ కోసం వెంకీ ఏకంగా మూడు నుంచి నాలుగు వారాల కాల్షీట్స్ కూడా ఇచ్చాడని సమాచారం.మెగా157 తర్వాత అందరూ ఎంతగానో వెయిట్ చేస్తున్న త్రివిక్రమ్- వెంకటేష్ కలయికలో రూపొందే సినిమా రిలీజ్ కానుంది. త్వరలో షూటింగ్ మొదలుకానున్న ఈ సినిమా 2026 సమ్మర్ లో రిలీజ్ కానున్నట్టు తెలుస్తోంది. గతంలో వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు రైటర్ గా వర్క్ చేసిన త్రివిక్రమ్, డైరెక్టర్ గా మారాక వెంకీతో కలిసి ఒక్క సినిమా కూడా చేయలేదని అందరూ భావించగా, ఇన్నాళ్లకి వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రానుండటంతో ఈ మూవీపై అందరికీ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పాటూ వెంకటేష్ దృశ్యం ఫ్రాంచైజ్ లో భాగంగా రానున్న దృశ్యం3ను కూడా నెక్ట్స్ ఇయర్ లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడని తెలుస్తోంది. దృశ్యం, దృశ్యం2 ఒరిజినల్ వెర్షన్ మలయాళంలో తెరకెక్కగా, ఆ సినిమాలను వెంకీ తెలుగులో రీమేక్ చేశాడు. ఇప్పుడు మలయాళంలో దృశ్యం3 తెరకెక్కుతుంది. అదే సినిమాను వెంకీ తెలుగులో చేయనుండగా, దృశ్యం3 నెక్ట్స్ ఇయర్ అక్టోబర్ లో రిలీజయ్యే అవకాశముంది.

# కీలక సన్నివేశాల చిత్రీకరణలో..




మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. కాగా ఇటీవలే ముస్సోరీలో రెండవ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడవ షెడ్యూల్ ను సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో చిరు,- నయనతారలపై కీలక సన్నివేశాలను షూట్ చేస్తారట. ఈ చిత్రంలో కేథరీన్, మాస్టర్ రేవంత్, ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానుంది. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని ఈ మూవీ కథ తనకు నచ్చిందని చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పిన సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ.. "సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుకున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది"అని అన్నారు. ఇక సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# దీపిక, మృణాల్, జాన్వీ ఒకే ఫ్రేమ్ లోనా?

ఐకాన్ స్టార్- అట్లీ సినిమాలో హీరోయిన్లు ఫైనల్ అయ్యారా? ముగ్గురు భామల ఎంపిక ప్రక్రియ పూర్త యిందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. బన్నీ 22వ చిత్రం ముంబైలో అధికారికంగా ప్రారంభ మైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ మొదలైందా? లేదా? అన్నది ఇంకా ఎలాంటి సమాచారం లేదు. అలాగే సిని మాలో హీరోయిన్లు ఎవరు ఎంపికయ్యారు? అన్నది కూడా రివీల్ చేయలేదు. అధికారి కంగా దీపికా పదు కొణే ఎంట్రీ ఒక్కటే ఖరారైంది.

మరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి. జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే ఇలా కొంత మంది పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే? మరో ఇద్దరు నాయిల్ని కూడా మేకర్స్ ఖరారు చేసినట్లు తెలిసింది. మృణాల్ ఠాకూర్ ని సెకెండ్ లీడ్ కి, థర్డ్ లీడ్ లో జాన్వీ కపూర్ ని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది.

అట్లీ ఇద్దరిపై టెస్ట్ షూట్ నిర్వహించి ఎంపిక చేసాడుట. ఇదే నిజమైతే తెరంతా అందాల జాతరే. దీపిక, మృణాల్, జాన్వీ కపూర్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఆ రచ్చ ఎలా ఉంటుందో ఊహకే అందదు. ఇంత వరకూ ఈ త్రయం కలిసి నటించింది లేదు. వీళ్లిద్దరికంటే దీపిక సీనియర్. స్టార్ డమ్ పరంగానూ తిరుగులేని నాయిక. కానీ పెర్ఫార్మెన్స్ లో మాత్రం మృణాల్ కి పోటీ కాదు. నటిగా మృణాల్ కే ఎక్కువ మార్కులు పడతాయి.

జాన్వీ కపూర్ తో పోలికి చేసినా? అదే పరిస్థితి. అందుకే మృణాల్ ని సెకెండ్ లీడ్ లో పెట్టినట్లు తెలు స్తోంది. కానీ క్రేజ్ పరంగా చూస్తే జాన్వీ కపూర్ కంటే ఓ మెట్టు కిందనే ఉంటుంది మృణాల్. మరి ఈ సినిమాలో ఈ ముగ్గుర్నీ అట్లీ ఎలా బ్యాలెన్స్ చేస్తాడు? అన్నది చూడాలి. హీరోయిన్లను అందంగా చూపిం చడంలో అట్లీ ఎక్స్ పర్ట్ కాదు. హీరోయిన్ల పాత్రలకు స్కోప్ పర్వాలేదు. మరీ పాటలకే పరిమితం చేయడం.



# అమ్మ ఆరోగ్యం చాలా బాగుంది

**అంజనాదేవి ఆరోగ్యంపై వదంతులు..**

**వదంతులను ఖండించిన తనయుడు నాగబాబు**



మెగాస్టార్ చిరంజీవి మాతృమూర్తి అంజనాదేవి ఆరోగ్యంపై మంగళవారం ఉదయం నుంచి కొన్ని వదంతులు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఆమె అనారోగ్యానికి గురయ్యారని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాబినెట్ మీటింగ్ మధ్యలోనే వెళ్లిపోయారని వార్తలు రావడంతో అభిమానులు, శ్రేయోభిలాషులలో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో, ప్రముఖ నటుడు, నిర్మాత నాగబాబు ఈ అంశంపై స్పందించారు. తన తల్లి అనారోగ్యంపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.

మంగళవారం ఉదయం కొందరు సామాజిక మాధ్యమం యూజర్లు అంజనాదేవి ఆరోగ్యం బాగోలేదని, ఆమె ఆసుపత్రిలో చేరారని తప్పుడు ప్రచారం చేశారు. 'చిరంజీవి తల్లికి అస్వస్థత', 'చిరంజీవి తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు' అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాగబాబు స్పందించారు.

"మా అమ్మ అంజనాదేవి గారి ఆరోగ్యం చాలా బాగుంది. ఆమె అనారోగ్యంతో ఉన్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి నిరాధారమైన వదంతులను నమ్మవద్దు" అని నాగబాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో నిర్ధారించుకోకుండా వార్తలు ప్రచారం చేయవద్దని పలువురు నెటిజన్లు కూడా కామెంట్లు చేస్తున్నారు.